Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699


అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 237 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 30 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## టిడిపికి కొత్త ఊపు

### లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు - రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణం





**అమరావతి, (రాజధాని వార్తలు):** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జాతీయ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో మంత్రి నారా లోకేష్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (వర్కింగ్ ప్రెసిడెంట్‌గా) బాధ్యతలు స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేయడం పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభిప్రాయపడ్డారు. అలాగే జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో మరింత



కృషి చేస్తానని, నాయకత్వం సూచించిన దిశానిర్దేశాలను పాటిస్తూ ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

## టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ అధినాయకత్వం పాత, కొత్త నాయకుల కలయికతో కమిటీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. టీడీపీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు కల్పించడం విశేషంగా మారింది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టపడి పని చేసిన నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇచ్చారు. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో కూడా కొత్త ఉత్సాహం కనిపించేలా టీడీపీ హైకమాండ్ కమిటీలను నియమించింది. సీనియర్ నాయకుల అనుభవాన్ని, జూనియర్ నాయకుల దూకుడును సమపాళ్లలో కలిపి కమిటీలను రూపొందించారు.

ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మంగళగిరి క్లస్టర్ ఇన్చార్జ్ గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి కూడా హైలెట్‌గా నిలిచారు. గతంలో సోషల్ మీడియాలో చురుకుగా పని చేసిన పలువురికి కూడా కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్న కాలంలోలాగే, ఈసారి కూడా సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ఈ కొత్త కార్యవర్గంతో టీడీపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## జర్నలిస్టులకు అవార్డులు : ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హర్షం

**అమరావతి, (రాజధాని వార్తలు):** సుదీర్ఘ విరామం తర్వాత జర్నలిస్టులకు అవార్డులు ప్రదానం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిటీని నియమించినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఫెడరేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ సందర్భంగా ఫెడరేషన్ కొన్ని విజ్ఞప్తులు చేస్తోంది: 1. గతంలో ప్రముఖ జర్నలిస్టుల పేరిట ఉన్న అవార్డులకు అదనంగా, జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు, సీనియర్ సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి, పొత్తూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ కార్టూనిస్ట్ టి.మోహన్ పేరిట అవార్డులు ప్రకటించే ప్రతిపాదనను పరిశీలించాలని కోరుతున్నాం. 2. ప్రింట్, బ్రాడ్‌కాస్ట్ మీడియాలతో పాటు డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న రిపోర్టర్లు, సబ్-ఎడిటర్లు, ఫొటో/వీడియో జర్నలిస్టులు, కార్టూనిస్టులు తదితర అన్ని విభాగాలకు ప్రాతినిధ్యం ఉండేలా అవార్డుల కేటగిరీలను రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



# ప్రతి గ్రామంలో అభివృద్ధి - ప్రతి గడపకు సంక్షేమం

**- శిలాఫలకాలు వేసి వదిలేయం, పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడమే కూటమి ప్రభుత్వ విధానం - 22 నెలల్లో ముదువర్తి పాలెంలో 1 కోటి 75 లక్షల అభివృద్ధి పనులు - లో వోల్టేజ్ సమస్యకు చెక్ 29 లక్షలతో విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ పనులు - వేసవి సెలవులలో నియోజకవర్గ వ్యాప్తంగా సిఎస్ఆర్ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ప్రజా సమస్యల పరిష్కార విషయంలో రాజీ పడమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. 16 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఇందుకూరుపేట మండలం ముదువర్తి పాలెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమ అనంతరం ఆమె మాట్లాడుతూ శంకుస్థాపన చేసేసి శిలాఫలకాలు వేసేయడం తమకు చేతకాదని.. ఏదైనా పని తలపడితే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడమే కూటమి ప్రభుత్వ విధానం అన్నారు. గత ప్రభుత్వం శిలాఫలకానికే పరిమితం చేసిన ముదువర్తి - ముదువర్తి పాలెం కాజ్ వే నిర్మాణం కూటమి ప్రభుత్వ పాలనలో తొలి దశ పూర్తి చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. తొలి దశ పూర్తి అయిన తర్వాత తీర ప్రాంత గ్రామాలలో ఉన్న ఉప్పు నీటి సమస్యను నివారించగలిగామన్నారు. 202 కోట్ల నిర్మాణ వ్యయంతో రెండవ దశ కూడా పూర్తయితే ఇందుకూరుపేట - విడవలూరు ప్రయాణ దూరం 50 కిలోమీటర్లు తగ్గడమే కాకుండా విడవలూరు ఇందుకూరుపేట మరియు టిపి గూడూరు మండలాల్లోని దాదాపు 30 కి పైగా గ్రామాలకు తాగునీటి సమస్య ఉండదన్నారు. గత ఐదేళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన పల్లె సీమలలో నేడు అభివృద్ధి చిగురుస్తోందని గ్రామాల పునర్నిర్మాణం కోసం కొట్లాది రూపాయలు కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 22 నెలల కాలంలోనే ఒక్క ముదువర్తి పాళెం గ్రామంలోనే 1 కోటి 75 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామంటే గ్రామీణ అభివృద్ధి పై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. రాజు కాలనీ నుంచి స్మశానానికి వెళ్లే రహదారి లేకపోవడంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 7 లక్షల రూపాయలతో బ్రిడ్జ్ మరియు రహదారి సౌకర్యం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముదువర్తి పాలెం గ్రామంలో లో వోల్టేజ్ సమస్య నివారించేందుకు 4 లక్షల రూపాయలతో ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న కొత్త విద్యుత్ స్తంభాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ముదువర్తి పాళెం గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం జల్ జీవన్ మిషన్లో భాగంగా తాగునీటి పైప్లైన్ నిర్మాణం కోసం 80 లక్షలు మంజూరై ఉన్నాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తారు అన్నారు. ముదివర్తి పాళెం పరిధిలో సాగునీటి కాలువలలో 40 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రానున్న వేసవి సెలవులలో నియోజకవర్గ వ్యాప్తంగా సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. వావిళ్ళ గ్రామంలో పెయింటింగ్ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన ముదివర్తి పాళెం గ్రామానికి చెందిన కత్తుల వినీల్ తల్లి కత్తుల ధనలక్ష్మికు ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానన్నారు. అనంతరం స్థానిక టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు నివాసంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై అందరూ ఐకమత్యంగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు, ఇందుకూరుపేట మండలం మరియు ముదువర్తిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కళారత్న అవార్డుల ప్రదానోత్సవం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చదువుతోపాటు కళల్ని ప్రోత్సహించాలని సినీ రచయిత శ్రీరామ్ చౌదరి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులోని టౌను హాలునందు అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నృత్య ప్రదర్శనలు, కళారత్న అవార్డు ప్రదానం, సమ్మర్ సంగీతోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మేడిది సుబ్బయ్య ట్రస్టు ఫౌండర్ డాక్టర్ మేడిది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంగీతానికి స్పందించని వారు ఉండరు. సంగీతం అనేది మనుషులు ప్రకటించే గొప్ప అంశం. సంగీతానికిని జాతి, కుల, మత, వర్గ, ప్రాంత, దేశ బేధాలు లేకుండా మనుషుల్ని కలిపే శక్తి ఉంటుందని తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళారత్న అవార్డు గ్రహీతలు డాక్టర్ పి.నారాయణ మూర్తి (హైదరాబాద్), రంగస్థల స్వర బ్రహ్మ జి. రామకృష్ణ (నెల్లూరు), బి.గిరిజలక్ష్మి (సూళ్లూరుపేట), నాట్య మయూరి అపర్ణ (నెల్లూరు), పందిటి సుబ్బయ్య (నెల్లూరు), ఎం.వి.ఎన్.ఎస్.దుర్గ (తిరుపతి), సి.హెచ్.రాజా దాసు (దక్కిలి), నాయబ్ రసూల్ (నెల్లూరు), కె.మస్తానయ్య (చౌటపాలెం) తుమ్మల సీతారామయ్య (యల్లంటి) లను శాలువా, మెడల్, మొమెంటో, ప్రశంసాపత్రం, కిరీట దారణతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కర్నాటి ఆంజనేయరెడ్డి, డాక్టర్ కె.బాబు అగస్టస్, డాక్టర్ షేక్ ఇంతియాజ్, లక్ష్మీ నారాయణ, బూదాటి రాధాకృష్ణయ్య, మిరియాల వెంకట రమణయ్య, ఎ.ఎం.రత్నం, యనమల నాగేశ్వరరావు, ఎస్.వి.రమేష్ బాబు, షేక్ రియాజ్ బాషా, షేక్ పర్వీన్, అందే శ్రీనివాసులు, బిట్టు సరస్వతి, బల రామయ్య నాయుడు, మురళీమోహన్ రాజు, చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి, శ్రీకర్ రెడ్డి, వివిధ జిల్లాల నృత్య కళాకారులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎఇని నియమించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట ట్రాన్స్‌కో సహాయ ఇంజనీర్ పోస్ట్ ఖాళీ అయ్యి 10 నెలలు గడచినా ఇప్పటివరకు కొత్త ఎఇని ఏర్పాటు చెయ్యనందున పట్టణ ప్రజలు విద్యుత్ సరఫరా విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నారు. ఈమేరకు ఎఇని నియ మించాలని కోరుతూ ట్రాన్స్ కో డిఇకి ఆయన వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సామర్ల కోట టౌన్ ఎఇ బదిలీపై వెళ్లి 10 నెలలు అయిన సందర్బంగా వేసవి కారణంగా ఎదురయ్యే విద్యుత్ సమస్యల విషయంలో ఎవరిని సంప్రదించాలో తెలియడం లేదన్నారు. అలాగే పట్టణంలో ఎస్సీ, ఎస్టీ లకు అందించే సోలార్ కనెక్షన్ లకు సంభందించి 200 కుటుంబాలు ఎంపిక కాగా వారికి సోలార్ కనెక్షన్‌లో చాలా కుటుంబాలకు ఏర్పాటు చేసి సర్వీసులు మార్చాల్సి ఉందన్నారు. వీటికి ఆటంకం ఏర్పడుతున్నందున విద్యుత్ ఉన్నతధికారులు తక్షణం స్పందించి సామర్లకోట పట్టణ ఎఇని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ హరిబాబు కోరారు.

## రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం మంత్రి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. తెలంగాణను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య ప్రాచ్య దేశాల్లో తెలంగాణ టూరిజంపై ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. చైనా, వియత్నాం టూరిజం మోడళ్ల గురించి అధ్యయన యాత్రలపై ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వరంగల్, సోమశిలలో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి జూపల్లి చెప్పారు. రామప్ప దేవాలయం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు నిర్దిష్ట కాల పరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.

## రేవంత్ రెడ్డికి నాకు వ్యక్తిగత పంచాయతీ లేదు : కేటీఆర్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ‘అధికారం రావడం, పోవడం రొటీన్‌గా జరిగేదే. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. కానీ.. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పాటు.. బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయి. అధికారం మనకేమీ కొత్త కాదు’ అని మాజీ మంత్రి అన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడవద్దని, ఆగమై ఓటు వేయొద్దని అన్నారని మాజీ మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డికి.. తనకు వ్యక్తిగత పంచాయతీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతారని క్లియర్‌గా చెప్పారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలామంది చెప్పారని తెలిపారు. 2023 తర్వాత బీఆర్ఎస్‌కు చాలా షాక్‌లు తగిలాయన్నారు. ‘అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. కేసీఆర్‌కు రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు’ అని కేటీఆర్ తెలిపారు. గతంలో కేసీఆర్ రైతుబంధు ఇస్తుంటే.. ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా అని? పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధును కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని గుర్తుచేశారు. కానీ.. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలన్నారు. చాలా నియోజకవర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు.. ఈ ఎమ్మెల్యే తమకొద్దని అనుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

# సౌత్ మోపూరు గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామంలో 44 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజ కీయాలు ఎన్నికలు లేని వేళ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవ సరమైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సౌత్ మోపూర్ గ్రామంలో అభివృద్ధికి 3 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు కేటాయించామని వెల్లడించారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రలకు నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్, గుండ్లపాలెం పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పములుల ప్రదీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాపూరు శేఖర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, టిడిపి నాయకులు అన్నం సుధాకర్ గౌడ్, మన్నవరపు భాస్కర్, పములుల గోపాలయ్య, బండ్ల గోపాలయ్య, ఆరెద్దుల మని, తుళ్లూరు రామయ్య, తుళ్లూరు పెంచలయ్య, బట్ట కార్తీక్, పములుల వెంకటేశ్వర్లు, బట్ట రమణయ్య, ఎనీకల ప్రభాకర్, సుధాకర్, పముజల విజయ్, పములుల శ్రావణ్, లీలా ప్రసాద్, శ్యామయ్య, పందెం శ్రీధర్, పన్నెం సునీల్, మొరా శివ, పములుల వెంకటరమణయ్య, ఆలకుంట శ్రీను, రాపూరు అంకయ్య, కాలయ్య, బండి సీనయ్య, మేకల శివయ్య, డి.వెంకటేశ్వర్లు, బండి వెంకటరమణయ్య, సుమంత్, రాపూరు అప్పారావు, తిరు పాల్, చైతన్య, వెంకటే శ్వర్లు, తాడిపర్తి శ్రీనివాసులు, కసుమూరు రవి, మేకల పెంచలయ్య, ఆర్.శ్రీను, అంబురు అన్నపూర్ణమ్మ, సూర్య శ్రీహరి తిరుపతి మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషపై పట్టు - పరభాషాభ్యసనకు ఆయువు పట్టు

## - మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి - బాలయ్య

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** మాతృభాషపై పట్టు సాధిస్తే తద్వారా మరెన్నో భాషలను సులువుతరంగా నేర్చుకోవచ్చు నని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య అన్నారు. పట్టణంలోని ఆర్‌పిబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కన్నడం, తమిళం, మలయాళం భాషాభ్యసనంలో సాధించిన ప్రావీణ్యతను ఆ భాషల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారులు, తల్లిదండ్రులు సమక్షంలో మంగళవారం పరీక్షింపజేశారు. ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య ఆధ్వర్యంలో 26 తెలుగు సరళ పదాలతో రూపొందించిన "తెలుగు జ్యోతి" పుస్తకం ఆధారంగా పలు తరగతులకు చెందిన 15 మంది విద్యార్థులు కన్నడం, తమిళం, మలయాళం భాషలను స్వీయ అభ్యసన ద్వారా కేవలం 4 నెలల వ్యవధిలో ధారాళంగా చదవడం, రాయడం చేయగలుగుతుండటం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందుకు తగిన ప్రోత్సాహం అందించిన ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్యను వారు అభినందించారు. తమ పిల్లలు ఇతర భాషల అభ్యసన తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ మాతృభాష వస్తే మరిన్ని భాషలనైనా నేర్చవచ్చు అనే ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు పరభాషలను నేర్పుతున్నట్లు తెలిపారు. ఏ భాష అభ్యసన కైనా మాతృభాషపై పట్టు కలిగి ఉండటం ఆవశ్యకమని తెలియజేయడమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా నిపుణులు షింజో మైకేల్, ఉష, సులోచన, సిఆర్‌ఎంటి ముని మోహన్, ఉపాధ్యాయులు అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నూరు శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలు పరుస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు డిఆర్‌డబ్ల్యు కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ శ్రీ పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీలతో కలసి పాల్గొని వివిధ కంపెనీలకి ఎంపికైన నిరుద్యోగ యువతకు ఆఫర్ లెటర్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నారా లోకేష్ బాబు 20 లక్షలు ఉద్యోగాలు ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగ యువతకు నియోజకవర్గంలో 7 మినీ జాబ్ మేళా, 3 మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపుగా 1768 మంది హాజరు కాగా 1057 మంది నిరుద్యోగులు ఉపాధి పొందారనీ మంగళవారం కూడా దాదాపుగా 15 కంపెనీలు 900 మందికి పైగా ఈరోజు జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నాయన్నారు. వైజాగ్ నందు గూగుల్ డేటా ఏ ఐ I సెంటర్‌ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఉండేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. దీని ద్వారా 2 లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు.

# చిలమత్తూరు కమ్మ వీధిలో నీటి సమస్య పరిష్కరిస్తాం

## - ఎంపీడీఓ విజయమ్మ హామీ




**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** వరదయ్యపాలెం మండలంలోని చిలమత్తూరు కమ్మ వీధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీఓ విజయమ్మ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి నీలిమ, పంచాయతీ కార్యదర్శి లోకేష్ పాల్గొన్నారు.

# అక్రమ మట్టి మాఫియాకు తెర లేపిన చోటా నాయకుడు

## - మట్టి మాఫియాకు అండగా రెవెన్యూ అధికారులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పెళ్లకూరు మండలంలోని ముమ్మారెడ్డిగుంట పంట పొలాల్లో నుండి మట్టిని శ్రీకాళహస్తి ఇటుకరాయి బట్టీలకు, వెంచర్లకు తరలిస్తూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని బూడిద పాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా హిటాచీలు పెట్టి ట్రాక్టర్లు ద్వారా శ్రీకాళహస్తి ఇటుకురాయి బట్టీలకు మట్టి తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నేనే మంత్రి నేనే రాజు అనే విధంగా వ్యవహరించడం అతని ప్రత్యేకత, ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా పంట పొలాలు నుండి మట్టి తరలిం చకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్న వాటిని పక్కనపెట్టి తన అవినీతి సంపాదనను మూడు పూలు ఆరు కాయలుగా అవినీతి సంపాదనకు పాల్పడుతున్నట్లు, ముమ్మారెడ్డి గుంట ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రింబగళ్లు తేడా లేకుండా పంట పొలాలు నుండి భారీ హిటాచిలు ట్రాక్టర్లు ద్వారా మట్టిని శ్రీకాళహస్తి ఇటుక రాయి బట్టీలకు తరలించి జేబులు నింపుకోవడం ఈయన ప్రత్యేకత మట్టి అక్రమంగా తరలించి లక్షల రూపాయలను కొల్లగొట్టారని విమర్శలు ఉన్నాయి. మట్టిని తరలింపుపై అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ అధికారులు మామూలు మత్తులో తెలిసి తెలియనట్టుగా విధులు నిర్వహించడం ఒక నిదర్శనం. జిల్లా రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపుపై అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవాలని ముమ్మారెడ్డి గుంట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పురాతన, కొత్త పాఠ్య పుస్తకాల డిజిటలైజేషన్ గొప్ప విషయం

## - మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ మంగళవారం వరికుంటపాడు మండలం కన్యంపాడు వద్దగల మనసు ఫౌండేషన్ను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మనసు ఫౌండేషన్ ప్రతినిధి రాయుడుతో మాట్లాడుతూ ఎప్పటి నుంచి ఇక్కడ ఫౌండేషన్ నడుస్తోంది, ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు, ఇప్పటికి ఎన్ని పుస్తకాలు సేకరించారనే వివరాలను అడిగే తెలుసుకున్నారు.. పురాతన, నూతన పాఠ్యపుస్తకాలను సిటిలైజేషన్ చేయడం ద్వారా భావితరాలకు ఎంతో ఉపయోగకరమని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ విషయమై మనసు ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. సుమారుగా 15000 పైచిలుకు పాఠ్యపుస్తకాలను ఇతరాలను డిజిటలైజేషన్ సంతోష దాయకమని ఆయన అభివర్ణించారు. మనసు ఫౌండేషన్ మొత్తం కలే తిరిగి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ప్యాకింగ్ వ్యవస్థ, స్కానింగ్ వ్యవస్థ, డిజిటలైజేషన్ను ప్రత్యక్షంగా పరిశీలించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. మనసు ఫౌండేషన్ ప్రతినిధి రాయుడు మాట్లాడుతూ మార్చి-18, 2018 నుండి మనసు ఫౌండేషన్ తమ కార్యకర్తలను ప్రారంభించిందని తెలిపారు. ప్రత్యక్షంగా సుమారు 30 మందికి ఉపాధి



కల్పించామన్నారు. దాతలు ఎవరైనా తమ వద్ద ఉన్న పురాతన, నూతన పుస్తకాలను మనసు ఫౌండేషన్‌కి అందజేసి డిజిటలైజేషన్ ప్రక్రియకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ప్రతినిధులు భాస్కర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేయాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పర్యావరణ పరిరక్షణకు సమగ్ర కార్యాచరణతో పనిచేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికా రులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ, వన్యప్రాణి పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. నగర వనాల నిర్వహణ, వనరుల సమీకరణపై కూడా చర్చ జరిగింది. అటవీ సంరక్షణలో భాగంగా ఎర్రచందనం రక్షణకు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, తీరప్రాంతాల్లో ఒలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ, అటవీ అగ్ని ప్రమాదాల నివారణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. పెనుశిల నరసింహ వన్యప్రాణి అభయారణ్యానికి సంబంధించిన ఈకో సెన్సిటివ్ జోన్ జోనల్ మాస్టర్ ప్లాన్ సిద్ధీకరణ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈకో సెన్సిటివ్ జోన్‌లో యూకలిప్టస్ తోటల ప్రతిపాదనలను కూడా పరిశీలించారు. అదేవిధంగా రిజర్వ్ అటవీ ప్రాంతాలకు వెలుపల ఉన్న రెవెన్యూ భూముల్లో పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి జిల్లా టూరిజం మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఉదయగిరిలో క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ ఏర్పాటు ద్వారా కలప ఆధారిత జీవనోపాధులను ప్రోత్సహించడం, తీరప్రాంతంలో గ్రేట్ గ్రీన్ వాల్ అభివృద్ధి, రిజర్వ్ అటవీ ప్రాంతాలకు వెలు పల ఉన్న తడిబయళ్ల (వెట్‌లాండ్స్)పై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదనలపై కలెక్టర్ చర్చించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తి చేయాలని,



అటవీ పర్యావరణ చట్టాల అమలులో కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఒలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణలో భాగంగా ట్రీ ఫౌండేషన్ రూపొందించిన రెండు అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. "భారత తూర్పు తీరాన్ని తీర్చిదిద్దే మౌన శిల్పులు – సముద్ర తాబేళ్లు" అనే పోస్టర్‌లో ఆంధ్ర తీరంలో కని పించే నాలుగు రకాల తాబేళ్ల వివరాలు ఉండగా, "వలల్లో చిక్కుకున్న సముద్ర జీవులను సురక్షితంగా విడుదల చేసే విధానం" అనే పోస్టర్‌లో చేపల వలల్లో చిక్కుకున్న తాబేళ్లు తదితర సముద్ర జీవు లను ఎలా రక్షించాలనే అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కె.మహబూబ్ బాషా, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్, ట్రీ ఫౌండేషన్ చైర్‌పర్సన్, వ్యవస్థాపకురాలు డా.సుప్రజ ధారిణి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎంతకాలమీ నీతిబాహ్య రాజకీయాలు?

'మే 4 తర్వాత నేను బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి మరోసారి బెంగాల్ రావాల్సి వస్తుంది' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు. 'ఒడిషా, బిహార్ తర్వాత బెంగాల్‌లో కమలం వికసిస్తుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ బెంగాల్ నలుమూలగా సీఏపీఎఫ్ దళాలను మోహరించింది. 'ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా మరో రెండు నెలలు ఈ దళాలు బెంగాల్‌లోనే ఉంటాయి' అని కేంద్ర హోంమత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను, ముఖ్యంగా మహిళా ఓటర్లను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు మోదీ ప్రచార కార్యక్రమాలను ఉద్దేశిస్తే బెంగాల్‌లో 15 రోజులు మకాం వేసిన అమిత్ షా.. అతి సూక్ష్మ స్థాయిలో పార్టీ ఎన్నికల వ్యూహరచన చేయడంలో అపర చాణక్యుడు. ఒక రాష్ట్రాన్ని గెలుచుకునేందుకు ఈ నాయక ద్వయం ఎన్నికలకు ఎంతో ముందే పకడ్బందీ వ్యూహాన్ని రచిస్తుంది. గెలిచేందుకు కావల్సిన కథనాన్ని సృష్టిస్తారు. సామ దాన భేద దండోపాయాల్ని ప్రయోగిస్తారు. అన్ని వ్యవస్థల్నీ ఉపయోగించుకుంటారు. 2.5 లక్షలమంది భద్రతా బలగాలతో బెంగాల్‌ను ఒక రణరంగంగా మార్చివేశారు. ఇన్ని చేసినా బెంగాల్‌లో బీజేపీ అధికారానికి రాగలుగుతుందా? ప్రజలు మార్పు కోరుకుని, హిందువులు సంఘటితమై, మహిళలు ఎక్కువ సంఖ్యలో మొగ్గు చూపితే, వ్యవస్థలు పూర్తిగా సహకరిస్తే బీజేపీ విజయం ఖాయమే. అయితే బెంగాల్ ప్రజలు మమతా బెనర్జీని తమ అస్తిత్వానికి చిహ్నంగా భావించి, హిందుత్వ ప్రభావాలకు లోను కాకపోతే తృణమూల్ కాంగ్రెస్ వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి తీరుతుంది. నిజానికి రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ కూడా బెంగాల్లో మమతా బెనర్జీ విజయం సాధించాలనుకోవడం లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి కలిసికట్టుగా పార్లమెంటులో ప్రతిఘటించినప్పుడు తృణమూల్ అండగా నిలిచింది. ఆ మరునాడే రాహుల్‌గాంధీ బెంగాల్‌లో పర్యటించి మమతా బెనర్జీ అవినీతి పాలనను తీవ్రంగా విమర్శించారు. బెంగాల్‌లో హిందూ ఓటర్లు సంఘటితం కావడానికి ఆమె విధానాలే కారణమని నిరసించారు. ఒకవైపు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ మమతా బెనర్జీకి మద్దతుగా ప్రచారం చేస్తే.. కాంగ్రెస్, వామపక్షాలు ఆమెను తీవ్రంగా దుయ్యబట్టాయి. వాటి వైఖరి ఇండియా కూటమిలో చీలికను ప్రస్ఫుటం చేయడమేగాక, బీజేపీకి ఎంతో కొంత ఉపయోగపడే అవకాశాలున్నాయి. గతంలో వెంకయ్యనాయుడు అభివర్ణించినట్లుగా కాంగ్రెస్ 'ఢిల్లీలో దోస్తీ, గల్లీల్లో కుస్తీ' అన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఒకవైపు బీజేపీ జాతీయ స్థాయిలోనే కాక, ప్రాంతీయ స్థాయిలో కూడా ఎన్డీఏలోని వివిధ శక్తుల్ని సంఘటితం చేస్తే కాంగ్రెస్ దేశమంతటా బీజేపీని ఎదుర్కోగల బలమైన కూటమిని ఏర్పర్చుకోలేకపోతోంది. ఇది ఆ పార్టీ బలహీనతను ఎత్తి చూపుతోంది. మమతా బెనర్జీ పట్ల మాత్రమే కాకుండా, కేజ్రీవాల్ విషయంలో కూడా కాంగ్రెస్ ఒకే వైఖరి అవలంబిస్తోంది. అందుకు కారణాలు లేకపోలేదు. అయితే దేశంలో స్వతంత్రంగా వ్యవహరించే ప్రాంతీయ పార్టీలు ఒంటరై, ఆత్మరక్షణలో పడుతున్నాయనడానికి ఇది నిదర్శనం. ఒకవైపు బెంగాల్ ఎన్నికల హోరు సాగుతుండగానే మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరడం విస్మరించలేని ఆసక్తికర పరిణామం. ఇది సూచిస్తున్నదేమిటి? ప్రస్తుత అసెంబ్లీ పోరాటాలు ఇంకా ముగియక ముందే మరో ఎనిమిది నెలల తర్వాత ఎన్నికలు జరిగే పంజాబ్‌పై బీజేపీ అగ్రనేతలు దృష్టి సారించారు! ఆ రాష్ట్రంలో ఆప్ ప్రభుత్వంపై ప్రబలుతోన్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని అక్కడ బీజేపీని బలోపేతం చేసేందుకు పకడ్బందీగా వ్యూహరచన చేసినట్లు కనపడుతోంది. పంజాబ్‌లో ఆప్ విజయానికి కారకుడైన రాఘవ్ చద్దాను లోబరుచుకుని, ఇతర ఎంపీలను ఈడీ, సీబీఐ కేసులతో భయభ్రాంతులకు గురి చేసిందన్న విమర్శలకు తావున్నప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ వ్యవహార శైలి కూడా ఈ విపరిణామానికి కారణమనడంలో సందేహం లేదు. వన్ మ్యాన్ పార్టీ అయిన ఆప్‌ను పంజాబ్‌లోనే కాదు, ఢిల్లీలో కూడా బలహీనపరిచేందుకు, ఆ పార్టీ నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు బీజేపీ అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఇదీ బీజేపీ నీతి. దేశ రాజకీయాల్లో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకునేందుకు, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు అన్ని ఆయుధాలు ప్రయోగించడంలో బీజేపీ అగ్రనేతలు ఆరితేరారు. రాజ్యసభ సీట్లను ఆప్ విక్రయించిన తీరు కూడా ఈ భ్రష్ట రాజకీయానికి దారి తీసింది. సీట్లను కొనుగోలు చేసిన వారిని భయపెట్టడం, మళ్లీ కొనుగోలు చేయడం పెద్ద విషయం కాదు. యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ భూషణ్, అశుతోష్, షాజియా ఇల్మీ లాంటి వారిని అవమానించి బయటకు పంపి పారిశ్రామికవేత్తలు, కోటీశ్వరులను అందలాలు ఎక్కించడమే ఆప్‌ను నైతికంగా బలహీనపరిచింది. పశ్చిమ బెంగాల్‌లో మమత పార్టీ ప్రాంతీయ రాజకీయ పక్షమే అయినప్పటికీ సాగరికా ఘోష్ వంటి జర్నలిస్టును, మేనకా గురుస్వామి వంటి న్యాయవాదిని, అణగారిన వర్గాలకు చెందిన మమతా బాలా థాకూర్‌ను రాజ్యసభకు పంపించారు. సీపీఎం కేరళ నుంచి జాన్ బ్రిటాస్ అనే జర్నలిస్టును రాజ్యసభకు పంపింది. ఇలాంటి వారిని బీజేపీ తమ వైపునకు తిప్పుకోగలదా? ప్రాంతీయ పార్టీలు పార్లమెంటుకు ఎవరిని పంపించాలన్న విషయంలో ఎంత ఆచితూచి వ్యవహరించాలో ఈ ఘట్టం తెలియజేస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఒక శుభోదయాన తమ పార్టీని వదిలి మరో పార్టీలో చేరడం భారతదేశ రాజకీయాలు ఎంత హీనమైన స్థితికి చేరుకున్నాయో చెప్పేందుకు ఒక బలమైన ఉదాహరణ.

# మే 5న సౌత్ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

## - సౌత్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్‌లో షాపు రూములు, రెండు కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు లీజు గజిటు నోటిఫికేషన్ నెంబర్ 18/2026 నందలి నిబంధనలు ప్రకారం అత్యవసర షార్ట్ నోటీసు 17.03.2026 ద్వారా ఇచ్చిన షరతులకు లోబడి అప్ప గించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పరిమితికి గుత్తకిచ్చు టకుగాను మే 5న తేది ఉ.గం.11.00 లకు సౌత్ జోన్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలతో నిర్వహించడం జరుగునని సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

షాపు రూములు:

1).డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (గ్రౌండ్ ఫ్లోర్) (వార్డు నెం.35, నియర్ స్పింగ్ రోడ్):- 8, 9, 10, 11 (ఎస్సీ), 12, 13 (పిహెచ్) & 15 (ఎస్సీ).

2). డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (మొదటి అంతస్తు) (వార్డు నెం.35, నియర్ స్పింగ్ రోడ్):-2 (ఎస్సీ), 3,4,5,6,7,8, 9,10,11(ఎస్సీ), 12,13 (పిహెచ్),14 (ఎస్టీ), 15 (ఎస్సీ).

3). జగదాంబ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-3,5 (పిహెచ్), 11,12,14 & 13 (ఎస్టీ).

4).పాత బస్ స్టాండ్ ఫేస్-2 (వార్డు నెం.35):- 1,2,3 (పిహెచ్), 4,5,6, 7(ఎస్సీ), 8, 9(ఎస్టీ), 10,11, 12 (ఎస్సీ),13, 14.

5).పాత బస్ స్టాండ్ ఫేస్-1 (వార్డు నెం.35):- 5(ఎస్సీ).

6).పద్మనగర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.39, లక్ష్మిటాకీస్ దగ్గర):-3,6,7,11 (జనరల్), 4(ఎస్సీ), 12(ఎస్సీ) & 8 (ఎస్సీ).

7).సూర్యబాగ్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31, నియర్ జివిఎంసి జోనల్-4 ఆఫీసు):- 9 (ఫస్ట్ ఫోర్).

8).టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-19,21,33,37 (జనరల్).

9). డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయము:- 09 (పస్ట్ ఫ్లోర్). 10 (ఎస్.సి), 13 (పి.హెచ్).

11).ఆశీల్ మెట్ట వాణిజ్య సముదాయము:- 1, 6 (జనరల్),

మార్కెట్లు:

1) రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్. 2) నెహ్రూ బజార్ మార్కెట్ 3) శ్రీనగర్ మార్కెట్.

కళ్యాణ మండపములు:

1) సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణ మండపం, 2) శ్రీ పొట్టి శ్రీరాములు కళ్యాణ మండపం. పైన తెలిపిన వాణిజ్య సముదాయములకు, కళ్యాణ మండపములకు, మార్కెట్లకు 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 05-05-2026 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు సౌత్ జోన్ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# చిలముత్తూర్‌లో త్రాగునీటి ఎద్దడి

**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** వరదయ్యపాలెం మండలంలోని చిలముత్తూర్‌లో త్రాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో గ్రామంలోని దాహార్తి తీర్చుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతూవున్నారు. ఇదే విషయమై గత వారం రోజులు ముందు చిలమత్తూర్ పంచాయతీ కమ్మ వీధికి చెందిన శ్రీరాములు నాయుడు ఎంపీడీఓకు అర్జీ ఇచ్చి త్రాగునీటి సమస్యను పరిష్కరించమని కోరారు. తాగునీటి సమస్య గురించి చెబుతూ ఉన్న పట్టించుకోకుండా డెవలప్మెంట్ ఆఫీసర్ ఫోన్ చూస్తూ ఉండిపోయారని తెలిపారు. తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం, చిలమత్తూరు గ్రామం, కమ్మ వీధిలో నీటి సమస్యతో అల్లాడుతున్న గ్రామస్తులు గత ఐదు సంవత్సరాలుగా తాగునీరు లేక తాగడానికి నీళ్లు కోసం రెండు వీధుల అవతల నుండి మంచినీరు తెచ్చుకొని జీవనం సాగిస్తున్న అక్కడ ప్రజలు సమస్యని పరిష్కరించమని అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా, తమ సమస్యను చెవిలో కూడా వేసుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా సంబంధింత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ విషయంపై స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్‌ను వివరణ కోరగా తమ దృష్టికి సమాచారం వచ్చిందని, మరో రెండు రోజుల్లో బోరు వేసి పైపులైన్ దొర తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# శ్రీవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలి




## - తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వాసుపల్లి దంపతులు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రతి కుటుంబంపై తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం తిరుమలలో వాసుపల్లి గణేష్ కుమార్ దంపతులు శ్రీవారి ప్రత్యేక బ్రేక్ దర్శనం చేసుకున్నారు. కలియుగ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని, తిరుమల కొండలు రా ఇక్కడి ప్రాంతం స్వర్గధామం అని వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు సుభిక్షంగా ఉండాలని, అలాగే దక్షిణ నియోజకవర్గ ప్రజలు వైసీపీ శ్రేణులు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. స్వామివారి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్కు మళ్ళీ మంచి రోజులు వస్తాయని అన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ తీసుకు వచ్చిన కూటమి ప్రభుత్వానికి అభినందనలు : ప్రియాంక దండి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేశంలోనే అన్ని వనరులతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ రావడం ఆహ్వానించదగ్గ విషయ మని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటనలో కూటమి ప్రభుత్వాన్ని కృషి చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ని అభినందించారు. సాధ్యమైనంత తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి, స్థానిక రాజకీయ నాయకుల నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రికి ఆమె విజ్ఞప్తి చేసారు. గతంలో అనేక ప్రారంభోత్సవాలు జరిపి కూడా ఇంత వరకు పూర్తి కాని ప్రాజెక్టలు చాలా ఉన్నాయని. గూగుల్ డేటా సెంటర్ తొందరగా ప్రారంభం అయితే అనేక ఐ టీ కంపెనీలు వచ్చే అవకాశం ఉన్నాయని, విశాఖ దక్షిణాది రాష్ట్రాలలో ఐ టీ హైదరాబాద్, బెంగళూరుని మించి ఐటీ క్యాపిటల్‌గా ఎదిగే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని, పోలవరం ప్రాజెక్ట్ లాగా కాలయాపన చేయవద్దని ప్రియాంక



విజ్ఞప్తి చేసారు.

# పన్నుల చెల్లింపులో 50 శాతం వడ్డీ రాయితీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్నులు చెల్లించేందుకు గడువు 50 శాతం వడ్డీ రాయితీతో ఈ నెలాఖరు వరకు ఉందని పెద్దాపురం పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలి పారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ గడువులోగా పన్ను బకాయిలు చెల్లిస్తే పాత పన్నులపై 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుతం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని ఆయన తెలిపారు. పెద్దాపురం పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెలాఖరులోగా పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

# ఇంధన కొరతకు సాంకేతిక లోపాలే కారణం

## - పరిశీలనలో సివిల్ సప్లై డైరెక్టర్ పద్మజ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** గత నాలుగు రోజులుగా పెట్రోలు, డీజిల్ కొరత సమస్యకు కొన్ని సాంకేతిక ఇబ్బందులే కరణం తప్ప బ్యాంకుల్లో ఇంధన నిల్వలు లేకపోవడం కారణం కాదని రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ స్పష్టం చేశారు. పెద్దాపురం పట్టణంలో ఆమె పర్యటించి తహశీల్దార్ సి హెచ్ వెంకటలక్ష్మితో కలసి పలు పెట్రోల్ బంకులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని బ్యాంకుల్లో యజమానులను ఇంధన కొరత, లభ్యతపై ఆరా తీసామన్నారు. బ్యాంకుల్లో ఏర్పడిన సాంకేతిక ఇబ్బందుల కారణంగానే కొంత ఇబ్బంది ఏర్పడింది తప్ప ఎలాంటి సమస్య లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి సేవలు అందించేందుకే కృషి చేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఇబ్బంది ఎలా ఉన్నా వరి కోత యంత్రాలకు రోజుకు 70 లీటర్లు చొప్పున డీజిల్ అందిస్తూ ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నట్టు ఆమె చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానిని ప్రజలు నమ్మవద్దని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ వెంకటలక్ష్మి, విఆర్వోలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్‌కు స్పందన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ పరీక్షకు విశేష స్పందన లభిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు తెలిపారు. సామర్లకోట ప్రగతి కాలేజీలో నిర్వహించిన ఈ పరీక్షను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు దార బాని కృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఇంజనీరింగ్ లక్ష్యాలను సాధించేందుకు ఎంసెట్ పరీక్షకు సక్రమంగా సిద్ధం కావడం చాలా అవసరమన్నారు. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ముందుగానే మోడల్ పరీక్షల ద్వారా ప్రాక్టీస్ చేయడం ద్వారా ఒత్తిడిని జయించి, ప్రభుత్వం నిర్వహించే అసలు ఎగ్జామ్‌లో మంచి ర్యాంక్ సాధించవచ్చన్నారు. ఇంతకుముందు ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మోడల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు, ప్రభుత్వ ఎంసెట్‌లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కాలేజ్ ఏవో సి హెచ్ ఆర్ సత్యనారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు జి.సురేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జాన్వీ అందాల విందుకు శ్రుతి బోనస్ ట్రీట్





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమా ఇప్పుడు టాలీవుడ్ హాట్ టాపిక్. ఈ చిత్రం 25 జూన్ 2026న విడుదల కానున్నట్లు ప్రకటించడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే పెద్ద తెరపై కేవలం చరణ్ యాక్షన్ ట్రీట్ మాత్రమే కాదు... గ్లామర్ పరంగా కూడా భారీ పోటీ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్‌గా మారనుంది. ఇందులో చరణ్ ప్రధాన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ ఇప్పటికే తన గ్లామర్‌తో కుర్రకారును ఊపేస్తుంటే.. ఇప్పుడు తనకు పోటీగా స్పెషల్ సాంగ్‌లో శ్రుతిహాసన్ ఎంట్రీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ గ్లామర్ ఎలివేషన్ పీక్స్‌లో ఉంటుందని ఇప్పటికే విడుదలైన పాటలు పోస్టర్లు చెబుతున్నాయి. ఒకవైపు గ్రామీణ వాతావరణం.. మరోవైపు జాన్వీ అందచందాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అయితే కేవలం జాన్వీతోనే సరిపెట్టకుండా మెగా ఫ్యాన్స్‌కు బోనస్ ట్రీట్ ఇవ్వాలని దర్శకుడు ప్లాన్ చేశారు. దీని కోసం ఏకంగా 3.3 కోట్ల భారీ రెమ్యూనరేషన్‌తో శ్రుతిహాసన్‌ను రంగంలోకి దించారు. హైదరాబాద్ శివార్లలో శ్రుతిపై ప్రస్తుతం ప్రత్యేక గీతాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ ప్రత్యేక గీతం షూటింగ్ మరో రెండు రోజుల్లో పూర్తి కానుంది. ఈ స్పెషల్ సాంగ్ కోసం ఏఆర్ రెహమాన్ మాంచి మాస్ మసాలా బాణీని అందించినట్లు లీకులు అందుతున్నాయి. గతంలో రవితేజ నటించిన బలుపు సినిమాలో శ్రుతిహాసన్ తనదైన గ్లామర్ – ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో హృదయాల్ని గెలుచుకుంది. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో రామ్ చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయబోతోంది. జాన్వీలాంటి గ్లామర్ డాళ్ సినిమాలో ఉన్నప్పుడు శ్రుతిహాసన్ తన స్పెషల్ సాంగ్‌లో అంతకుమించి అందాల విందు వడ్డించాల్సి ఉంటుంది. అందుకే ఈ ఇద్దరు భామల మధ్య గ్లామర్ యుద్ధం మెగా అభిమానులకు కన్నుల పండుగగా మారబోతోంది. ప్రస్తుతం శ్రుతిహాసన్ కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉంది. ప్రభాస్ సలార్ 2లో శ్రుతి నటించాల్సి ఉంది. ఇంతలోనే పెద్దిలోని ఈ స్పెషల్ సాంగ్ కోసం ఈ బ్యూటీ ప్రాధాన్యతను ఇవ్వడం విశేషం. మిస్కిన్ దర్శకత్వంలో రూపొందుతున్న ట్రైన్ అనే తమిళ చిత్రంలోను శ్రుతి నటిస్తోంది. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇదొక ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ అని సమాచారం. అలాగే ఆకాశంలో ఒక తార అనే తెలుగు చిత్రంలోను శ్రుతి నటిస్తోంది.

# కరుప్ప కూడవా.. లిరికల్ వీడియో..పూనకాలేనా?




విభిన్నమైన చిత్రాలకు, పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో సూర్య. గత కొంత కాలంగా ఎన్ని ప్రయోగాలు చేసినా సూర్యకు కలిసి రావడం లేదు. ఎంత కొత్త కథ అని ప్రయత్నించినా చేదు అనుభవమే ఎదురవుతోంది. జై భీమ్ తరువాత మరో సక్సెస్‌ని తన ఖాతాలో వేసుకోలేకపోతున్న సూర్య ఈ సారి పక్కా రూటెడ్ స్టోరీతో చేస్తున్న మూవీ కరుప్పు. ఆర్.జె. బాలాజీ దర్శకుడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై టాలెంటెడ్ బ్రదర్స్‌గా పేరు తెచ్చుకున్న ఎస్. ఆర్ ప్రభు, ఎస్.ఆర్. ప్రకాష్ బాబు ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో నిర్మించారు. మే 14న తమిళంతో పాటు తెలుగులో అత్యంత భారీ స్థాయిలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీంతో సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న సందర్భంగా టీమ్ ప్రమోషన్స్‌ని స్పీడప్ చేసింది. ఈ సందర్భంగా ఫస్ట్ లిరికల్ వీడియోతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది. తమిళ వెర్షన్‌కు సంబంధించిన కరుప్పా కూడవా..అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేసింది. సాయి అభ్యంకర్ ఈ పాటకు సంగీతాన్ని అందించడమే కాకుండా సంప్రదాయ పల్లె వాయిద్యాలతో ఈ పాటకు వీఎన్ మహాలింగంతో కలిసి స్వరాన్ని కూడా అందించాడు. స్పెషల్ వీడియో సాంగ్‌లతో యూత్‌ని ఉర్రూతలూగించిన సాయి అభ్యంకర్ ఈ పాటకు మాత్రం లోకల్ వాయిద్యాలని ప్రధానంగా తీసుకుని మ్యూజిక్ చేసిన తీరు ఆకట్టుకుంటోంది. ఓ ఎమోషనల్ సాంగ్‌గా సాగే ఈ సాంగ్ ప్రముఖ ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ విశేషంగా ఆకట్టుకుంటోంది. అండము పిండము...అలర వక్కిరన్..ఆగండ కన్నోడ... అంటూ రోమాంచితంగా సాగే ఈ పాట థియేటర్లలో మాత్రం సూర్య అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గాడ్ మోడ్, నాగ నాలు పేరు.. వంటి సాంగ్స్ నెట్టింట, ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. తాజాగా విడుదల చేసిన థర్డ్ లిరికల్ వీడియో మాత్రం థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. విజువల్స్ పరంగానూ, లిరికల్ పరంగానూ ఆడియన్స్‌కు అదే ఫీల్‌ని కలిగించేలా ఉంది. మే 14న రిలీజ్‌కు ముస్తాబవుతున్న ఈ మూవీలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. చాలా ఏళ్ల విరామం తరువాత సూర్యతో కలిసి త్రిష నటించిన సినిమా కావడంతో అంతా ఆసక్తిగా ఈ మూవీ రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో కురుప్పుస్వామి స్టోరీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీ సూర్య ఫ్లాపులకు బ్రేక్ వేసి భారీ బ్లాక్ బస్టర్‌ని అందిస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# సమంత అటో.. ఇటో...!



ఖుషి' తర్వాత చాలా గ్యాప్ తీసుకుని సమంత 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మధ్యలో వెబ్ సిరీస్‌తో, ఒకటి రెండు సినిమాలో గెస్ట్ రోల్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆమె అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకు మా ఇంటి బంగారం సినిమా విడుదలకు రెడీ అయ్యింది. ఇప్పటికే విడులైన పాటలకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ దక్కింది. సినిమాను సాధ్యం అయినంత వరకు ఎక్కువగా ప్రమోట్ చేసేందుకు సమంత ప్రయత్నాలు చేస్తుంది. సమంత చాలా గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో బజ్ విపరీతంగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఫ్యాన్స్‌లో ఉన్న ఆసక్తి, రెగ్యులర్ ప్రేక్షకుల్లో కనిపించడం లేదు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న కారణంగా మా ఇంటి బంగారం సినిమాను ప్రేక్షకులు ఏ మేరకు ఆదరిస్తారు అనేది చూడాలి. మా ఇంటి బంగారం సినిమా ప్రమోష న్‌లో భాగంగా అభిమానులతో సమంత చిట్ చాట్ చేసింది. ఆ సమ యంలో చాలా విషయాలపై స్పందిం చింది. అయితే ఆమె తదుపరి తెలుగు సినిమా ఏంటి అనే విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా సినిమాలు చేయబోతుందా అనే విషయంలోనూ స్పష్టత ఇవ్వలేదు. దాంతో సమంత తదుపరి కెరీర్ ఏంటి అనే విషయమై అభిమానుల్లో గందరగోళం నెలకొంది. ఈ మధ్య కాలంలో సమంత కొత్తగా వైవాహిక జీవితంను మొదలు పెట్టింది. తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైనట్లుగా చెప్పిన సమంత అనారోగ్య సమస్యలను సైతం ఎదుర్కొంది. ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా మారింది. అంతే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆమె కొత్త జీవితం మొదలు పెట్టడంతో కెరీర్ పరంగా స్పీడ్ అందుకునే అవకాశాలు ఉన్నాయని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. సమంత గతంలో మాదిరిగా రెగ్యులర్ కమర్షి యల్ పాత్రలు చేసేందుకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. అయితే ఆమెతో కలిసి నటించే హీరో ఎవరు అనేది ప్రశ్నార్థకంగా ఉంది. సీనియర్ హీరోయిన్స్‌ను స్టార్ హీరోలు పక్కన పెడుతున్నారు. కొత్త వారితో ఎక్కువ సినిమాలు చేస్తున్నారు. కనుక సమంత హీరోలకు జోడీగా నటించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే బాలీవుడ్‌లో మాత్రం ప్రయత్నాలు చేస్తే స్టార్ హీరోలకు జోడీగా సమంత నటించే అవకాశాలు దక్కించు కోవచ్చు. కానీ సమంత బాలీవుడ్‌కి వెళ్తుందా లేదంటే టాలీవుడ్‌లోనే ప్రయత్నాలు కొనసాగిస్తుందా అనేది చూడాలి. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా, కమర్షి యల్ పాత్రల్లో నటించే అవకాశం రాకుంటే లేడీ ఓరియం టెడ్ సినిమాలు ఎక్కువగా చేసే అవకాశాలు ఉన్నాయి. అందుకే సమంత మా ఇంటి బంగారం సినిమా తర్వాత ఏం చేయబోతుందా అనే ఆసక్తి ఫ్యాన్స్‌లో మొదలైంది. సౌత్‌లో పెళ్లి అయిన హీరోయిన్స్‌కి గతంలో ఆఫర్లు ఉండేవి కావు. కానీ ఇప్పుడు పెళ్లి తర్వాత కూడా చాలా మంది హీరోయిన్స్ స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్నారు. నయనతార పెళ్లి చేసుకుని, ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. కాజల్ సైతం హీరోయిన్‌గా కెరీర్‌ను పెళ్లి తర్వాత కూడా కొనసాగించడం మనం చూస్తున్నాం. అందుకే సమంత టాలీవుడ్, కోలీవుడ్‌లో కమర్షియల్ హీరోయిన్‌గా కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. స్టార్ హీరోలకు జోడీగా సమంతను మరోసారి చూడాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆమె బాలీవుడ్‌కి వెళ్తుందా..? సౌత్ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తుందా అనేది ఆసక్తిగా మారింది.

# 20 ఏళ్లకే 'పోకిరి'ని మర్చి పోయారేంటి?



తెలుగు సినిమా చరిత్ర పుటలను తిరిగేస్తే కొన్ని సినిమాలు ప్రముఖంగా కనిపిస్తాయి. అందులో 'పోకిరి' ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. మహేష్ బాబును సూపర్ స్టార్‌గా మార్చిన 'పోకిరి' సినిమాతో దర్శకుడు పూరి జగన్నాథ్ డాషింగ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న విషయం తెల్సిందే. అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా రికార్డ్‌లన్నింటిని కూడా తూడ్చి పెట్టిన పోరికి సినిమా ఎంతో మందికి ఆల్ టైమ్ ఫేవరేట్ అనడం అతిశయోక్తి కాదు. మహేష్ బాబు ఇమేజ్‌ను అమాంతం పెంచేసిన పోకిరి సినిమా విడుదలై సరిగ్గా 20 ఏళ్లు పూర్తి అయింది. 2006 ఏప్రిల్ 28న ఒక మోస్తరు అంచనాలతో విడుదలైన పోకిరి సినిమా రోజులు గడుస్తున్నా కొద్దీ హిట్.. సూపర్ హిట్.. బ్లాక్ బస్టర్.. ఇండస్ట్రీ హిట్‌గా మారుతూ వచ్చింది. ఇంటర్వెల్ సీన్, క్లైమాక్స్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉండటంతో ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అయ్యారు. పోకిరి వంటి సినిమాకు సంబంధించిన ఏ చిన్న విషయం అయినా మేకర్స్ పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ 20 ఏళ్ల అరుదైన మైలు రాయిని చేరుకున్నప్పటికీ పోరికి సినిమా గురించి చిన్న సెలబ్రేషన్ కూడా లేదు. ఆ మధ్య ఒక చిన్న హీరో సినిమా వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా హడావిడి చూశాం, అంతే కాకుండా ఆ సినిమాను రీ రిలీజ్ చేసి హంగామా చేశారు. కానీ పోకిరి సినిమా 20 ఏళ్ల సందర్భంగా ఫ్యాన్స్ హంగామా తప్ప మేకర్స్ నుంచి ఎలాంటి హడావిడి లేదు. దాంతో చాలా మంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు పూరి జగన్నాథ్ అయినా పోకిరి 20 ఏళ్ల సందర్భంగా ట్వీట్ లేదా ఒక యూట్యూబ్ వీడియో లేదంటే ఒక ఆడియో బైట్ అయినా ఇచ్చి ఉంటే బాగుండేది కదా అని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే పోకిరి సినిమా గురించి ఆయన కనీసం ట్వీట్ వేయలేక పోయాడు. ప్రస్తుతం ఆయన దృష్టి మొత్తం రాజమౌళి సినిమాపై ఉంటుంది అనడంలో సందేహం లేదు. పైగా మహేష్ బాబు ట్వీట్ వేయాలి అన్నా కూడా కచ్చితంగా రాజమౌళి పర్మిషన్ కావాల్సి ఉంటుంది. అందుకే మహేష్ బాబు పోకిరి 20 ఏళ్లకు సంబంధించిన పోస్ట్ పెట్టి ఉండడు అని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎక్కువగా సోషల్ మీడియాలో ఉండే పూరి జగన్నాథ్ ఎందుకు పోకిరి సినిమా గురించి పోస్ట్ చేయలేదు అంటూ ప్రశ్నిస్తున్నారు. మహేష్ బాబుతో కొన్ని కారణాల వల్ల పూరికి గ్యాప్ వచ్చింది.

# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

**- తన ఆటోలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావును ఆసుపత్రికి తీసుకు వెళ్లి మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్ బలరాం : ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు**




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని మధుపాడ గ్రామ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగినట్లు గజపతినగరం ఎస్సై కె.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు.

ఆయన అందించిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా గంట్యాడ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కాని స్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు విధులలో భాగంగా బొబ్బిలి దాడితల్లి అమ్మవారి బందోబస్తు నిమిత్తం వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిందని కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు. శ్రీనివాసరావు తన యొక్క మోటార్ సైకిల్‌పై గజపతినగరం మండలం మధుపాడ గ్రామం పాలధార చెరువు దగ్గరకు వచ్చేసరికి బొబ్బిలి వైపు నుంచి గజపతినగరం వైపు వెళ్తున్న ఒక కారు హెచ్.సి శ్రీనివాసరావు వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో, అజాగ్రత్తగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్.ఐ కే కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు. ప్రమాదంలో గాయాలు తగిలిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావును మెంటాడ మండలం రాబంద గ్రామానికి చెందిన బలరాం అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో చికిత్స నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావును ఆటో డ్రైవర్ బలరాం అంబులెన్స్‌తో వెళ్లి విజయనగరంలో గల తిరుమల హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు.

# టీ.సి.ఎస్.కు ఎంపికైన 8 మంది సీతం విద్యార్థులు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ప్రముఖ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ ద్వారా ఎంపికయ్యారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, సాంకేతిక పరిజ్ఞానం మరియు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించగా, 8 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరిలో 6 మంది విద్యార్థులు టిసిఎస్ నింజా కేటగిరీలో రూ. 3.5 లక్షల వార్షిక వేతనంతో, మరో ఇద్దరు విద్యార్థులు టిసిఎస్ డిజిటల్ కేటగిరీలో రూ. 7.2 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. టిసిఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని పేర్కొంటూ, రాబోయే దశల్లో ఇంకా కొంతమంది విద్యార్థులు టి.సి.ఎస్‌లో ఎంపిక అవుతారని తాము ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలతో కళాశాలను అనుసంధానం గావించి విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే తమ ముఖ్య లక్ష్యమని అన్నారు. విద్యార్థులు ఇలాంటి నేషనల్ స్థాయి ఎంపిక పరీక్షలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించి ఉన్నతమైన కెరీర్‌ను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ సరిపోలమ్మ అమ్మవారి సిరిమాను సంబరాల్లో సిరమ్మ




**బొబ్బిలి, (రాజధాని వార్తలు):** బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి మండలం, బొబ్బిలిలో కొలువై వున్న శ్రీశ్రీశ్రీ సరే పోలమ్మ అమ్మవారి సిరిమాను మహోత్సవం చోడిగంజి రమేష్ నాయుడు, ఆణు వంశిక ధర్మకర్త ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. చోడిగంజి రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వైఎస్‌ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మలి శ్రీశ్రీశ్రీ సరే పోలమ్మ అమ్మవారి సిరిమాను సంబరాలలో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న సిరమ్మకు చోడిగంజి రమేష్ నాయుడు, సరే పోలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ సరే పాలమాంబ అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దాడి తల్లి అమ్మవారు పండుగ మహోత్సవంలో సిరమ్మ





**బొబ్బిలి, (రాజధాని వార్తలు):** బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ దాడి తల్లి అమ్మవారి పండుగ రథోత్సవం సావు వెంకట మురళీ కృష్ణారావు (మాజీ మున్సిపల్ చైర్మన్) బొబ్బిలి మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. సావు వెంకట మురళీకృష్ణారావు ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వైఎస్‌ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారి రథోత్సవం సంబరాలలో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న సిరమ్మకు సావు వెంకట మురళి కృష్ణారావు, దాడితల్లి అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ దాడితల్లి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో సావు వెంకట మురళీకృష్ణరావు మాజీ మున్సిపల్ చైర్మన్, (బొబ్బిలి మున్సిపాలిటీ) స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంధన సరఫరా పరిస్థితిపై కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా గుర్ల మండల కేంద్రంలోని జయసింహ సాయి ఏజెన్సీస్ బిపిసిఎల్ ఔట్లెట్‌ను తనిఖీ చేసి, బంకులో ఉన్న ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులను పరిశీలించారు. బంకుకు వచ్చిన వినియోగదారులతో మాట్లాడి జిల్లాలో ఎటువంటి పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసి, అనవసర భయాందోళనలకు గురి కావద్దని సూచించారు. అనంతరం గుర్ల మండలం పెనుబర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసి, నిల్వలను సమృద్ధిగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని బంక్ యాజమాన్యానికి సూచించారు. ఇక చీపురుపల్లిలోని ఏపిఎఫ్ఎస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులను పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు నిరంతరాయంగా ఇంధనం అందుబాటులో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్రకు ఉత్తమ ప్రతిభ అవార్డు



भारत सरकार | Government of India
डाक विभाग | Department of Posts
आंध्र प्रदेश सर्किल | Andhra Pradesh Circle

उत्कृष्टता प्रमाण पत्र

श्री. बी. उपेंद्र, उपमंडलीय प्रमुख, गजपतिनगरम उपमंडल, विजयनगरम मंडल, विशाखापत्तनम क्षेत्र को 01.03.26 से 31.03.26 तक आयोजित पी.ओ.एस.बी. चैलेंज - एस.बी. चैंपियन प्रतियोगिता में उनके शानदार प्रदर्शन और समर्पित एवं विशिष्ट सेवा की सराहना में, मुख्य पोस्टमास्टर जनरल, आंध्र प्रदेश परिमंडल द्वारा यह प्रमाण-पत्र प्रदान किया जाता है।

Certificate of Excellence

Sri. B. Upendra, Sub Divisional Head, Gajapathinagaram Sub Division, Vizianagaram Division, Visakhapatnam Region is hereby awarded this Certificate of Excellence by the Chief Postmaster General, Andhra Pradesh Circle, in recognition of exemplary performance and in appreciation of dedicated and distinguished professional service in POSB Challenge- SB Champion Contest conducted from 01.03.26-31.03.26.

28.04.2026
Bapatla

बी. पी. श्रीदेवी / B. P. Sridevi
मुख्य पोस्टमास्टर जनरल/ Chief Postmaster General
आंध्र प्रदेश परिमंडल/ Andhra Pradesh Circle
विजयवाड़ा - ५२००१३/ Vijayawada- 520013



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో బాపట్లలో మంగళవారం జరిగిన ఎక్సెలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్రకు ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. పొదుపు విభాగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి చేతుల మీదుగా ఉపేంద్ర ఈ ఎక్సెలెన్స్ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ మార్చి నెలలో జరిగిన పొదుపు మేళలో ఉత్తమ ప్రదర్శనకు గాను ఉత్తమ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీనికి కృషి చేసిన తమ పోస్టాఫీస్ సిబ్బందికి ఈ అవార్డ్‌ను అంకితం చేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు. తమ సబ్ డివిజన్‌కి అవార్డ్ రావడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్రకు అభినందనలు తెలిపారు.

# శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ పాత్రికేయుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** వి.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ తరపున సాయంత్రం 5:30 నిమిషాలకు గుడి వీధిలోని గాంధి విగ్రహం వద్ద నివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల వేణుగోపాల్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కార్తీక్ నాయుడు. కందేరి, శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ పి ఆర్వో, ఈశ్వర్. వి (పరిటాల), పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యుత్ భవన్‌లో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

## - ముఖ్య అతిథిగా విజయానంద్ హాజరు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు విద్యుత్ భవనంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్–ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన సమగ్రమైనదిగా రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు కలిగిన భారతదేశాన్ని ఒకే దారిలో నడిపించే శక్తి ఈ రాజ్యాంగంలో ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ దేశం కోసం చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, గౌరవం కల్పించేలా రూపొందించబడిందని అన్నారు. ప్రస్తుత కాలంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న సమయంలో కూడా రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం అత్యంత అవసరమని, ముఖ్యంగా ప్రజాసేవలో ఉన్న అధికారులు రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ వంటి కీలక రంగాల్లో పనిచేసే సిబ్బంది పారదర్శకత, బాధ్యతాయుత సేవల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని, అదే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేసిందని, అది లేకపోతే వ్యవస్థలు సక్రమంగా నడవలేవని అన్నారు. అంబేద్కర్, వారి బృందం ఎంతో కష్టపడి రూపొందించిన ఈ రాజ్యాంగం ప్రతి పౌరునికి రక్షణగా నిలుస్తుందని, సామాజిక న్యాయం, సమానత్వాన్ని బలపరుస్తుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ అధికారి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని, తమ విధుల్లో రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడం ఒక పవిత్ర కర్తవ్యమని, విద్యుత్ భవనంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఉద్యోగుల్లో బాధ్యతా భావాన్ని పెంచి యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని విద్యుత్ భవనంలో ఏర్పాటు చేయడం సంస్థకు గౌరవకరమైన విషయమని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు విగ్రహం ఏర్పాటుకు అభ్యర్థించగా, మహనీయుల విగ్రహాలు సంస్థ ప్రాంగణంలో ఉండటం ఉద్యోగులకు స్ఫూర్తినిచ్చే అంశమని భావించి వెంటనే అనుమతినిచ్చినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, ముఖ్యంగా సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని సూచించారు. అంబేద్కర్ సేవలకు మనం ఎప్పటికీ ఋణపడి ఉంటామని, ఆ ఋణాన్ని తీర్చుకోవాలంటే ఆయన చూపిన మార్గంలో నడవడం, రాజ్యాంగ విలువలను కాపాడడం అత్యవసరమని తెలిపారు. విద్యుత్ భవనంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అంబేద్కర్‌కు మనం అందించే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకు లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ పవన్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్ధన్ నాయుడు, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం, ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర, డిస్కం, జిల్లా నాయకులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగం అధికారులు మరియు జిల్లాలోని సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాది పసల పొన్నారావు మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి వి.యం.పల్లికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుమారస్వామి తమ్ముడు పసల పొన్నారావు ఆకస్మిక మృతి చెందారు. ఈ విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి అత్తమ్మ సామాను అనసూయమ్మ, కుమారుడు బియ్యపు ఆకర్ష రెడ్డిలు కూడా సంతాపం తెలిపారు.అనంతరం కుమార్ స్వామి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పసల సురేష్, పసల సుమతి, శ్రీవారి సురేష్ తదితరులు పాల్గొ న్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే : మహేశ్ కుమార్

**నిజామాబాద్, (రాజధాని వార్తలు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# దాతల దాతృత్వం అభినందనీయం

## - గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్

**గూడూరు, (రాజధాని వార్తలు):** ఎంతమందికి డబ్బులు ఉన్న దానం చేసే గుణం అందరికీ రాదని దాతలు దాతృత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం వృద్ధాశ్రమంలో కుండా సందీప్ రెడ్డి దాతృత్వంతో వారి తల్లి కుండా సుహాల్ లత జ్ఞాపకార్థం ఎనిమిది లక్షల రూపాయలు వ్యయంతో గ్రౌండ్ ఫ్లోర్ పునరుద్ధరణ ఒకటవ అంతస్తు నూతన భవన నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అక్కడ ఉన్న వృద్ధులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కుని, పండ్లు ఆహార పదార్థాలను అందజేశారు. ఈరోజే భవన నిర్మాణదాత కుండా సందీప్ రెడ్డి జన్మదినం కావడంతో పేదల మధ్య కేకును కట్ చేసి ఆనందంగా తన జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతమందికి డబ్బులు ఉన్న దానం చేసే గుణం




అందరికీ రాదని, వృద్ధాశ్రమంలో ఉన్న పేదలకు వసతి కల్పించేందుకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూధనం ఆయకట్టు ప్రెసిడెంట్ సూరనేని రామచంద్రరావు, వి. సుమిత్ర, ఏ 5 హోటల్ నిర్వాహకులు బద్రిగిరి, టిడిపి రాష్ట్ర కార్యని ర్వహణ కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, వేముల సునీల్, చారిటీస్ నిర్వాహకురాలు కళ్యాణి, కార్యక్రమ పర్యవేక్షకులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి : జిల్లా బి.ఎస్.పి అధ్యక్షులు శ్రీరాములు



**గూడూరు, (రాజధాని వార్తలు):** బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా క్షేత్రస్థాయి నుండి కృషి చేయాలని బిఎస్పి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు సూచించారు. మంగళవారం గూడూరు హైవేలోని పోటుపాలెం రోడ్డు వద్ద ఉన్న ఒక ప్రైవేటు హోటల్లో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ సమీక్ష సమా వేశాన్ని నియో జకవర్గ అధ్యక్షులు తేరి మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి హాజరైన జిల్లా అధ్యక్షులు బి శ్రీరాములు మాట్లాడుతూ గూడూరు నియోజక వర్గంలోని బీఎస్పీ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జులు అధ్యక్షులు రాబోవు స్థానిక సంస్థ ఎలక్షన్‌కి చురుకుగా పాల్గొనాలని గ్రామ పంచాయతీలోను పట్టణాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి బీఎస్పీ పార్టీ తరపున అభ్యర్థులు నిలబెట్టి గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి నాశీన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని అరికట్టాల్సిందిగా ఆయా ప్రభుత్వాలను బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. బాధితులకు పూర్తిగా అండగా బిఎస్పి అండగా ఉంటుందని తెలిపారు. రెండు వారాలు ఒకసారి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జీలు ఒక కమిటీగా ఏర్పర చుకొని ఏడు మంది సభ్యులతో రెండు వారాలకు ఒకసారి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జీలు సమావేశం ఏర్పరచుకోవాలని నియోజక వర్గంలోని పార్టీ ఇన్చార్జీలు పార్టీ కండువాలు వేసుకొని ఫోటోలు తీసుకొని వాటిని బ్యానర్లు రూపంలో పలు ప్రదేశాల్లో పెట్టించాలని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జి రమణ, సుధాకర్, జిల్లా కార్యదర్శి ఇనమాల చెంగళరావు, జిల్లా కమిటీ సభ్యులు దాసరి సుందరంలు పాల్గొన్నారు. అనంతరం గూడూరు నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. నియోజకవర్గ ఇన్చార్జిలుగా ఇన్చార్జి మిజూరు సుబ్రహ్మణ్యం, ఎల్.వి సుబ్బయ్య, అధ్యక్షులుగా పి.మురళి యాదవ్, ఉపాధ్యక్షులు ఐ వి రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా యాకసిరి రవి కుమార్, కార్యదర్శిగా వాకాటి రవికుమార్, కోశాధికారిగా కర్లపూడి పోలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక రాబడి సాధించవచ్చు : సిఎస్ఎ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ

**గూడూరు, (రాజధాని వార్తలు):** రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి సాగు చేసుకుంటే అధిక రాబడి సాధించవచ్చని సిఎస్ఏ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. మంగళవారం గూడూరు, చిలకూరు మాడలాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సి ఎస్ ఏ జిల్లా కోర్డినేటర్ కృష్ణ పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులు లోకల్ గ్రూప్స్‌గా ఏర్పాడి ఆర్గానిక్ సర్టిఫికెట్ పొందుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి మీటింగ్ నిర్వహించి వారు పాటిస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి ఉత్పత్తులని ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఉపయోగించి వారు ఏ విధంగా మార్కెటింగ్ చేసుకుంటున్నారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వారు పాటిస్తున్నటువంటి పద్ధతులను అడిగి తెలుసుకుని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. ఎన్ ఎఫ్ ఏ మధు మాట్లాడుతూ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ద్వారా నిమ్మ, కూరగాయలు, పండ్లు మొదలగు పంటలకు



రైతులకు బిగ్ బాస్కెట్ ద్వారా మార్కెట్ రేట్ కంటే కూడా 10% అధికం ఇచ్చి రైతుల దగ్గర నుంచి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొంటున్నారని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి ప్రతి రైతు కూడా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఉంటే మార్కెట్ ధర కంటే కూడా 10% శాతం అధికంగా రేట్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ ప్రతి రైతు ఇది వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎఫ్ఎమ్టి పూర్ణిమ, ఏపీ సీఎంఎఫ్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచాలి : సిపిఐ నాయకులు డిమాండ్



**గూడూరు, (రాజధాని వార్తలు):** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం వివేకానంద రోడ్డులోని పెట్రోల్ బంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్.ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్ మాట్లాడుతూ దేశంలో యుద్ధం సాకుతో కృత్రిమ కొరత సృష్టించి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకు చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. నాలుగు రోజులుగా వాహనాలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నాయన్నారు. బాడుగలకు వాహనాలు నడిపే డ్రైవర్లు డీజిల్ లభించక పనులు కోల్పోవలసి వస్తోందన్నారు. అలాగే వ్యవసాయ రంగం కూడా కుదేలవుతోందన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగినంత నిల్వలు పెట్రోల్ బంకుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్.కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ.శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సయ్యద్ రిజ్వాన్, హనీఫ్, సమద్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం఼ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ: నారీ శక్తి నేతృత్వంలో చారిత్రక వాణిజ్య మైలురాయి

భారత్, న్యూజిలాండ్ మధ్య సోమవారం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ), అభివృద్ధి చెందిన ప్రపంచంతో భారత్ జరుపుతున్న చర్చల్లో ఒక నిర్ణయాత్మక మైలురాయిగా నిలిచింది. అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను రైతులు, మహిళలు, యువత, ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రత్యక్ష ప్రయోజనాలుగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో ఇదో కీలక అడుగు. యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి ప్రధాన అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో జరిగిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాల వరుసలోనే ఈ ఎఫ్‌టిఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ స్థితిని బలోపేతం చేస్తాయి. అలాగే... ప్రపంచంలోని అత్యంత లాభదాయకమైన ఆర్థిక వ్యవస్థలలో భారతీయ ఎగుమతిదారులకు పోటీతత్వ ప్రయోజనాన్ని కల్పిస్తాయి.




**ఎగుమతులు, ఉపాధికి బలమైన ప్రోత్సాహం**

భారతీయ ఉత్పత్తులన్నింటిపై సుంకాలను తక్షణమే రద్దు చేస్తామని న్యూజిలాండ్ హామీ ఇవ్వడం.. ఈ ఉభయ పక్షాలకు ప్రయోజనకరమైన (విన్-విన్) ఒప్పందంలో అత్యంత కీలకాంశం. ప్రస్తుతం మన ప్రధాన ఎగుమతులపై అక్కడ 10% వరకు అమలవుతున్న పన్నుల అడ్డంకి తొలగిపోతుంది. వస్త్రాలు, తివాచీలు, నూలు, బట్టలు, పాదరక్షలు, బ్యాగులు, బెల్టులు, ఆటోమొబైల్ విడిభాగాలు, యంత్రాలు, పనిముట్లు, రత్నాలు, ఆభరణాలు, హస్తకళల వంటి శ్రమతో కూడిన రంగాలకు ఇది భారీ ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఉద్యోగాలను సృష్టించే ఈ పరిశ్రమలు భారతీయ ఎమ్ఎస్ఎమ్ఈ వ్యవస్థకు వెన్నెముక లాంటివి. ఇవి ధరల పరంగా పోటీతత్వాన్ని, మార్కెట్ ప్రవేశాన్ని పొందడం ద్వారా లబ్ధి పొందుతాయి. దీనివల్ల ఎగుమతులు పెరగడమే కాకుండా.. తయారీ క్లస్టర్లు, కళాకారుల సంఘాలు, చిన్న తరహా పరిశ్రమలలో భారీ స్థాయిలో ఉపాధి కల్పన జరుగుతుంది. ఈ ఒప్పందం 2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భారత వాణిజ్య విధానాన్ని నడిపిస్తున్న విస్తృత తాత్వికతను ప్రతిబింబిస్తుంది. ఇది సమగ్రత, సాధికారత, ఉమ్మడి శ్రేయస్సు అనే సూత్రాలపై ఆధారపడి ఉంది. వాణిజ్యం అనేది కేవలం వ్యాపారమే కాకుండా.. రైతులు, కార్మికులు, మహిళలు, యువత, అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే జాతీయ పరివర్తన సాధనంగా పరిగణించబడుతోంది.

**నారీ శక్తి**

ఇది భారత మొట్టమొదటి మహిళల నేతృత్వంలోని ఎఫ్‌టిఏ. దీనికి సంబంధించిన చర్చలు జరిపిన బృందంలో దాదాపు అందరూ మహిళలే ఉండటం విశేషం. వీరిలో చీఫ్ నెగోషియేటర్, డిప్యూటీ చీఫ్ నెగోషియేటర్, సెక్టోరల్ లీడ్స్, న్యూజిలాండ్‌లో భారత రాయబారి కూడా ఉన్నారు. మోదీ ప్రభుత్వంలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుంది. అన్ని రంగాలలో పాలన, నాయకత్వం, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి జరుగుతున్న విస్తృత ప్రయత్నాలకు అనుగుణంగా ఉంది. జాతీయ అభివృద్ధికి నారీ శక్తి చోదక శక్తి అనే భావనను ఇది మరింత బలోపేతం చేస్తుంది.




**రైతులకు ప్రథమ ప్రాధాన్యత**

వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేలా ఈ ఎఫ్‌టిఏను అత్యంత జాగ్రత్తగా రూపొందించారు. కివీ, యాపిల్, తేనె వంటి ఉత్పత్తుల కోసం 'వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికల'కు న్యూజిలాండ్ మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశోధన సహకారం, సాగుదారుల సామర్థ్య పెంపు, తోటల నిర్వహణ పద్ధతులు, పంట అనంతర జాగ్రత్తలు, ఆహార భద్రత వ్యవస్థలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. యాపిల్ సాగుదారులు, స్థిరమైన తేనెటీగల పెంపకానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉత్పత్తిని, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, తద్వారా వ్యవసాయ శ్రేయస్సు పెరుగుతుంది. అదే సమయంలో, భారతదేశం తన ప్రధాన వ్యవసాయ ప్రయోజనాలను పటిష్టంగా కాపాడుకుంది. పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్, వే, పెరుగు మరియు చీజ్), కూరగాయలైన ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం, చక్కెర, కొన్ని రకాల నూనెలు, కొవ్వు పదార్థాల వంటి సున్నితమైన ఉత్పత్తులను సుంకాల మినహాయింపు నుంచి మినహాయించింది. దీనివల్ల దేశీయ రైతులు విదేశీ దిగుమతుల పోటీ నుండి రక్షణ పొందుతారు. అన్ని వాణిజ్య చర్చల్లోనూ రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటమే భారత్ విధానంలో ప్రధానాంశంగా ఉంది. యువత, నిపుణులు భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త మార్గాలను సృష్టించేందుకు, విద్యార్థులు, నైపుణ్యం కలిగిన నిపుణుల కదలికలను మెరుగుపరచడం ఈ ఒప్పందంలోని ఒక ప్రధాన విషయం. ఏదైనా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో మొదటిసారిగా, భారతీయ విద్యార్థుల కదలికలు, చదువు తర్వాత పని చేసే అవకాశాల కోసం న్యూజిలాండ్ ఒక నిర్మాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. భారతీయ విద్యార్థుల సంఖ్యపై ఎటువంటి పరిమితులు లేవు. విద్యార్థులు చదువుకుంటూనే వారానికి కనీసం 20 గంటల పాటు పని చేయడానికి అనుమతి లభిస్తుంది. చదువు పూర్తయ్యాక వర్క్ రైట్స్ స్టెమ్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరల్ స్కాలర్లకు నాలుగేళ్ల వరకు పొడిగించబడ్డాయి. ఈ ఒప్పందం ద్వారా ఏ సమయంలోనైనా 5,000 మంది భారతీయ నిపుణుల వరకు 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా' మార్గాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఐటీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, విద్య, నిర్మాణం వంటి రంగాలతో పాటు యోగా, ఆయుర్వేదం, భారతీయ వంటకాలు, సంగీత విద్య వంటి ఎంపిక చేసిన సంప్రదాయ రంగాలలో నిపుణులు మూడేళ్ల వరకు అక్కడ ఉండవచ్చు. అదనంగా, 'వర్కింగ్ హాలిడే వీసా' పథకం ద్వారా ఏటా ఒక వెయ్యి మంది భారతీయ యువకులు న్యూజిలాండ్‌లో 12 నెలల వరకు నివసించేందుకు, పని చేయడానికి అనుమతించబడతారు. ఇది సాంస్కృతిక మార్పిడిని, అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది.

**పెట్టుబడి మరియు ఆవిష్కరణలు**

భారతదేశంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేసేందుకు న్యూజిలాండ్ కట్టుబడి ఉంది. ఇది తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, ఆవిష్కరణా వ్యవస్థలు, ఉపాధి కల్పనకు మద్దతునిస్తుందని భావిస్తున్నారు. జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఈ ఒప్పందంలో ఒక 'రీబ్యాలెన్సింగ్ క్లాజ్' చేర్చబడింది. దీని ద్వారా పెట్టుబడి హామీలు నెరవేరని పక్షంలో భారతదేశం దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ఒప్పందం పరిశోధన, సాంకేతిక బదిలీ, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ఆధారిత రంగాలలో సహకారాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. దీనివల్ల వాణిజ్యంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామ్యాలు కూడా బలపడతాయి. వాణిజ్య వ్యూహం భారతదేశం-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ, దేశీయ సున్నితమైన అంశాలను గౌరవిస్తూనే, మన దేశంలోని శ్రమతో కూడిన రంగాలకు అర్థవంతమైన మార్కెట్ ప్రవేశాన్ని కల్పించే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యం వహించాలనే స్పష్టమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన వాణిజ్య వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది. నేడు భారతదేశం బలం, విశ్వసనీయత ఉన్న స్థానం నుంచి చర్చలు జరుపుతోంది. తగిన రక్షణలు లేకుండా సున్నితమైన రంగాలను ఇబ్బందుల్లోకి నెట్టిన గత దశాబ్దాల వాణిజ్య ఒప్పందాలలా కాకుండా, వ్యవసాయం, డైరీ, ఇతర సున్నితమైన రంగాలు పూర్తి రక్షణలో ఉండేలా ప్రస్తుత చర్చలు జరుగుతున్నాయి. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకుంటున్న తరుణంలో, ఈ వాణిజ్య ఒప్పందాలు వాణిజ్య విధానాన్ని జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో ఎలా అనుసంధానించవచ్చో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తాయి. ఇది వికసిత భారత్ 2047 పథంలో సమ్మిళిత వృద్ధిని, దీర్ఘకాలిక ఆర్థిక స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది.

**(రచయిత: పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి)**

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan